RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 359 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 మంగళవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో ఏకగ్రీవ మద్దతు



తెలంగాణ అసెంబ్లీలో వెనుకబడిన వర్గాలకు (బీసీ) విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ బిల్లులకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ తదితర పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో బీసీల లెక్క తేలిందని, రాష్ట్ర జనాభాలో 56.36% బీసీలు ఉన్నారని పేర్కొన్నారు. వారికి 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ బిల్లులను తెచ్చామని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లులకు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిల్లులకు పార్లమెంటులో ఆమోదం తీసుకురావడానికి అన్ని పార్టీలు కలిసి ప్రధాని మోదీని కలవాలని సూచించారు.

**బీసీల సంక్షేమానికి బీఆర్ఎస్ మద్దతు**

ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు, బీసీలకు రిజర్వేషన్లు అమలయితే వారు సమగ్ర అభివృద్ధి సాధిస్తారని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించిందని, మద్యం షాపుల్లో గౌడ కులస్తులకు రిజర్వేషన్ ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.20,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**పార్లమెంట్‌లో బిల్లులకు మద్దతు తెచ్చుకోవాలి - బీజేపీ**

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు బీజేపీ మద్దతు ప్రకటించినప్పటికీ, వీటికి పార్లమెంట్‌లో ఆమోదం లభించే వరకు ఆలస్యం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు.

**ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు - సీపీఐ**

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, విద్య, ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఆధారపడకుండా రాష్ట్ర పరిధిలోని రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కోరారు.

**ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా పాటించనున్న ప్రభుత్వం**

బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ గతేడాది ఫిబ్రవరి 4న ప్రారంభమైనందున, ప్రతి ఏడాది ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డేగా పాటించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ బిల్లులు అమలయ్యే దశలోకి రాగానే బీసీలకు విద్య, ఉపాధిలో గణనీయమైన ప్రయోజనాలు లభించే అవకాశముంది.

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు విశ్వవిద్యాలయం




హైదరాబాద్ / నగరనిజం : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుతో విశ్వవిద్యాలయాలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని సీఎం వెల్లడించారు. అలాగే, నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు మాజీ సీఎం రోశయ్య పేరు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని చెప్పారు. అదేవిధంగా, రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. సోమవారం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీ, మండలిలో సురవరం ప్రతాపరెడ్డి పేరుతో విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లును ప్రవేశపెట్టగా, దానికి ఆమోదం లభించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..రాజకీయాలు కలుషితమయ్యాయా? లేక నేతల ఆలోచనలు కలుషిత మయ్యాయా? అనేది అర్థం కాకుండా ఉందని అన్నారు. కొందరు కావాలని కులం ప్రస్తావన తెస్తున్నారని విమర్శించారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సెలెక్షన్ లిస్ట్ విడుదల

హైదరాబాద్ /నగరనిజం: : హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఎంపిక ఫలితాలు విడుదలయ్యాయి. ప్రొవిజనల్ సెలెక్షన్ లిస్ట్‌ను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. మొత్తం 581 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షల్లో 574 మంది ఎంపికైనట్లు వెల్లడించింది. తుది జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా శిశు సంక్షేమ శాఖల పరిధిలోని వసతి గృహాల్లో 562 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, శిశు సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదలైంది. నోటిఫికేషన్ ప్రకారం, ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో 298 పోస్టులు ఉన్నాయి. బీసీ సంక్షేమ శాఖలో గ్రేడ్-2 కింద మొత్తం 140 పోస్టులుంటే, అందులో ప్రీమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 87, పోస్టుమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 14, ప్రీమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 26, పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 13 ఖాళీలు ఉన్నాయి. ఇవన్నీ పూర్తి చేసి తుది జాబితాను టీఎస్‌పీఎస్సీ అధికారికంగా విడుదల చేసింది.

# -పారదర్శక పాలనతో ముందుకు - సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ / నగరనిజం : పరిపాలనను ప్రక్షాళన చేస్తూ పారదర్శక విధానాలతో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. సోమవారం అసెంబ్లీ ఆవరణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదాయం తగ్గినా, అప్పులు పెరిగినా ధైర్యం కోల్పోలేదని, ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు రూ. 6 వేల కోట్లతో 5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించనున్నట్టు చెప్పారు.

**ప్రధాన పథకాలు, సంక్షేమ చర్యలు**

ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం వంటి నిర్ణయాలను చేపట్టినట్లు సీఎం వివరించారు.

50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం అందుబాటులోకి తెచ్చారు.

స్వయం సహాయక సంఘాల మహిళలకు 1 కోటి 30 లక్షల చీరలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

రాష్ట్రంలోని 29,500 ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం తెలిపారు.

**కులగణన, రిజర్వేషన్లు**

కులగణనలో బీసీల సంఖ్య 56.36 శాతంగా నిర్ధారణ అయ్యిందని, వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.

ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు సంబంధించిన బిల్లును కూడా సభ ముందుకు తీసుకువచ్చినట్లు వివరించారు.

**ఆదాయం పెంచే చర్యలు**

ఇసుక, ఇతర వనరుల వినియోగాన్ని స్ట్రీమ్‌లైన్ చేస్తూ ఆదాయం పెంచే ప్రయత్నాలు చేపట్టామని సీఎం తెలిపారు.




గతంలో రోజుకు రూ. 1.5 కోట్లు మాత్రమే లభించగా, ఇప్పుడు ఇసుక ఆదాయం రోజుకు రూ. 3.5 కోట్లకు పెరిగిందని తెలిపారు. పన్నుల వసూలులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు.

**రాజీవ్ యువ వికాసం పథకం**

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది.

ఈ పథకం కింద రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు రుణాలు మంజూరు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు.

**రుణ నిబంధనలు:**

కేటగిరి-1: రూ. 1 లక్ష వరకు రుణం 80% రాయితీ
కేటగిరి-2: రూ. 2 లక్షల వరకు 70% రాయితీ
కేటగిరి-3: రూ. 3 లక్షల వరకు 60% రాయితీ

దరఖాస్తుల స్వీకరణ మార్చి 17 నుంచి ఏప్రిల్ 4 వరకు కొనసాగుతుందని, మే 30 నాటికి లబ్ధిదారుల ఎంపిక పూర్తవుతుందని సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కల్మా తగుల బెట్టారనే పుకార్లతో నాగ్‌పూర్‌లో ఘర్షణ



ముంబై, మార్చి 17: మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఉన్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి వద్ద దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం సోమవారం భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీ స్థాయిలో పోలీసులను మోహరించడంతోపాటు సందర్శకులపై ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో ఔరంగజేబు సమాధి ని సందర్శించాలనుకునే పర్యాటకులు ఇక పై భద్రతా బలగాలకు తమ గుర్తింపు పత్రాలను చూపించాల్సి ఉంటుంది. అంతేకాకుండా తమ వద్ద రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకం చేయాల్సి ఉంటుందని భద్రతా అధికారులు వెల్లడించారు. ఔరంగజేబు సమాధిని ప్రభుత్వం కూల్చివేయాలని లేని పక్షంలో తామే ఆ పని పూర్తిచేస్తామని విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ), బజరంగ్ దళ్‌లు హెచ్చరించాయి. దీంతో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుంది.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

- సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్వర్ సదాత్‌కు ఘన సన్మానం
- విశ్రాంత ఉపాధ్యాయులు సుదర్శన్



నారాయణపేట, మార్చి 17( నగర నిజం ): విద్యార్థిని విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని విశ్రాంత ఉపాధ్యాయుడు సుదర్శన్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతిలో విద్యార్థులు తొలిమెట్టుగా ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇట్టి సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం మరికల్ మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మరికల్ పట్టణ యువకుడు అన్వర్ సాదాత్ ను పాఠశాల ఉపాధ్యాయుల, పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టూరిజం పాలసీ-2025-2030 రాష్ట్ర ప్రభుత్వ మహత్తర ప్రణాళిక

హైదరాబాద్: వృద్ధి, ఉపాధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పర్యాటకాన్ని ప్రధాన చోదకశక్తిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం టూరిజం పాలసీ-2025-2030ని ప్రకటించింది. వివిధ ఏజెన్సీల అధ్యయనాల ఆధారంగా ఇతర రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలను క్రోడీకరిస్తూ ఈ పాలసీ రూపొందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఐదు సంవత్సరాల ప్రణాళిక, ఐదు లక్ష్యాలు, ఐదు వ్యూహాలతో రూపకల్పన సోమవారం జారీ చేసిన జీవో ద్వారా టూరిజం పాలసీ అమల్లోకి వచ్చింది. ఈ పాలసీ గడువు ఐదేళ్లుగా ఉండనుంది. టూరిజం రంగంలో భారీ పెట్టుబడులను సమకూర్చడంతో పాటు తెలంగాణను దేశవ్యాప్తంగా అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఉంది.

**టూరిజం పాలసీ లక్ష్యాలు:**

- రాబోయే ఐదేళ్లలో రూ. 15,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం
- మూడు లక్షల మందికి అదనపు ఉపాధి అవకాశాల కల్పన
- దేశీయ, అంతర్జాతీయ పర్యాటక రాకపోకల్లో తెలంగాణను టాప్-5 రాష్ట్రాల్లో నిలపడం
- డిజిటల్ మార్కెటింగ్ ద్వారా తెలంగాణ పర్యాటకాన్ని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడం
- రాష్ట్ర జీడీపీలో టూరిజం వాటాను 10 శాతం లేదా అంతకంటే అధికంగా పెంచడం

**వ్యూహాత్మక ప్రణాళిక ప్రత్యేక కమిటీలు**

తెలంగాణ పర్యాటక రంగాన్ని మరింత వ్యాప్తిచేయడానికి అనుభవపూర్వక పర్యాటకం, సంస్కృతి, సంప్రదాయాలు, వంటకాలు తదితర విభాగాల్లో ఐదు ప్రధాన వ్యూహాలను అమలు చేయనుంది. ఎకో టూరిజం, మెడికల్ %డ% వెల్నెస్ టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి**

రాష్ట్రవ్యాప్తంగా 27 ప్రాంతాలను ప్రత్యేక పర్యాటక ప్రాంతాలుగా గుర్తించి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. భద్రతా పరంగా పర్యాటక ప్రదేశాల్లో పోలీసు యూనిట్లు, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.




**ఐకానిక్ ప్రాజెక్టులు మెగా మాల్స్**

- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఐకానిక్ ప్రాజెక్టుల నిర్మాణం
- భూమి లభ్యతను బట్టి పీపీపీ మోడ్‌లో ఓఆర్ఆర్ ఎగ్జిట్‌పాయింట్ల వద్ద మెగా రిటైల్ మాల్స్ ఏర్పాటు
- గోదావరి, కృష్ణ నదుల వద్ద వాటర్ స్పోర్ట్స్, హౌస్ బోట్‌లు, రివర్ ఫెస్టివల్స్ ఏర్పాటు

**పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు**

పర్యాటక రంగ అభివృద్ధి కోసం ఐదు విభాగాలుగా ప్రాజెక్టులను వర్గీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. వారసత్వ భవనాలు, కోటలు, రాజభవనాలు, సమాధులను కార్పొరేట్ సంస్థలు స్వీకరించి పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రోత్సాహం అందించనున్నారు.తెలంగాణను ప్రపంచస్థాయి పర్యాటక గమ్యంగా మార్చేందుకు ఈ పాలసీ కీలకంగా మారనుంది.

నగరనిజం

18 మంగళవారం,మార్చి,2025

## పెంజర్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప ( స్పోర్ట్స్ ట్రాక్స్ ) దుస్తుల పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ








షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 17 నగర నిజం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు ( స్పోర్ట్స్ ట్రాక్స్) పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధి విషయంలో తాను ఎప్పుడు ముందు వరుసలో ఉంటానని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని పాఠశాల గదిలోనే ఏర్పరచుకోవాలని అన్నారు. జాతీయ నాయకులు ఎంతోమంది పేద కుటుంబంలో నుండి వచ్చారని గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు నేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న లక్ష్మి, భారాస మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య, స్థానిక మాజీ సర్పంచ్ లు బాలరాజు, బి సత్తయ్య, మాజీ ఉపసర్పంచులు కుమ్మరి రమేష్, పాముల రమేష్, మాజీ ఎంపీటీసీ దేశాల అంజమ్మ, ఎస్ఎంసి చైర్ పర్సన్ కుమ్మరి మంగమ్మ, పీటి మోనాలిసా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భీమయ్య, దామోదర్ రెడ్డి, దేశాల జైపాల్, ఎరోల్ల జగన్, బ్యాగరి రాజు, జంగయ్య యాదవ్, శ్రీరాములు యాదవ్, ఇంద్రసేనారెడ్డి, మాణిక్య రెడ్డి, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముసుగు ధరించిన అగంతకుడిని కఠినంగా శిక్షించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి

నారాయణపేట, మార్చి 17, ( నగర నిజం ):బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని తన స్వంత ఇంట్లో నిన్న రాత్రి తెల్లవారుజామున జరిగిన ముసుగు ధరించిన ఆగంతకుడి ఘటనపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ,

- తెలంగాణలో మహిళలకు భద్రత కరువైంది.
- ఒక మహిళా ఎంపీ ఇంట్లోనే రక్షణ లేకుంటే, సామాన్య మహిళల పరిస్థితి ఏంటి..?
- డీకే అరుణమ్మ గారి ఇంట్లో ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి.
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- వెంటనే ఎంపీ డీకే అరుణమ్మ గారికి పటిష్టమైన భద్రత కల్పించాలి.
- తెలంగాణలో మహిళలకు భద్రత క్షీణించిందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.

**బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణమ్మ గారి ఇంట్లో చోటుచేసుకున్న దుండగుడి ఘటన బయాందోళనలకి గురిచేస్తోంది.**



డీకే అరుణమ్మ నివాసంలో ఓ అనుమానాస్పద వ్యక్తి చొరబడిన ఘటన ప్రజలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నివాసానికి కేవలం కూత వేటు దూరంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం రాష్ట్రంలో భద్రతా వైఫల్యాన్ని వెల్లడిస్తోంది. రాష్ట్రంలో ఒక మహిళా ఎంపీ ఇంట్లోనే రక్షణ లేకుంటే, సామాన్య మహిళల పరిస్థితి ఏంటో ఊహించుకుంటేనే భయం వేస్తోంది.అనుమానాస్పద వ్యక్తి ఉద్దేశ్యం ఏమిటో తెలియదు, ఇంట్లో చిన్న పిల్లలు ఉండటంతో ఈ ఘటన మరింత బయాందోళనగా మారింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పాలనలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా చేతులెత్తేసింది. మహిళలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ఎటువంటి సమర్థమైన చర్యలు తీసుకోవడం లేదు. మహిళల భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య మరింత తీవ్రతరం అవుతోంది. మహిళల రక్షణ భారంగా మారి, నేరాలు పెరగడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు నేరాలను అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం అయింది.శ్రీమతి డీకే అరుణమ్మ గారి ఇంట్లో జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.శ్రీమతి అరుణమ్మ ప్రయాణిస్తున్న వాహనానికి ముందు పోలీస్ ఎస్కార్ట్ వాహనం తప్పనిసరిగా ఉండాలని సంబంధిత పోలీస్ ఉన్నతాధికారులని పదే పదే కోరినా తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భముగా మండిపడ్డారు.తక్షణమే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు స్పందించి మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో శ్రీమతి డీకే అరుణమ్మ ప్రయాణిస్తున్న వాహనానికి ముందు పోలీస్ ఎస్కార్ట్ వాహనం తప్పనిసరిగా వుండేవిదంగా ఆయా సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకరవాలని, తక్షణమే పోలీస్ వ్యవస్థను అప్రమత్తం చేయాలని,వెంటనే ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ గారి కుటుంబానికి ప్రత్యేక భద్రత కల్పిస్తూ, తన వాహనానికి ముందు పోలీస్ ఎస్కార్ట్ వాహనం వుండే విదంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి కోరారు.

# మంచినీటి సంరక్షణపై అవగాహన సదస్సు




నారాయణపేట,మార్చు 17, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్సిఆర్టి వారి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహః కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడింది. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నీటి వృధాను అరికట్టాలని ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలను పెంచాలని సూచించారు. నీరే జీవనాధారం అని తెలియజేస్తూ మొక్కలను పెంచాలని దీనివల్లే మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక డిగ్రీ కళాశాల అధ్యాపకులు కేశవ్, రామ్ రెడ్డి మరియు లక్ష్మణ్ గారిని పాఠశాలకు ఆహ్వానించి వారి చేత రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహః కార్యక్రమం ఉద్దేశాలను విద్యార్థులకు చెప్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ నీటి ఆదాను తెలియజేస్తూ ఇంకుడు గుంతలు ప్రాధాన్యత, బిందు సేద్యం, తుంపర సేద్యం మరియు ఇతర జల సంరక్షణ పద్ధతుల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో నర్సింగరాజ్, శ్రీమతి సుభాషిని మేడం, వెంకటేష్, రామకృష్ణ, శ్రీమతి వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ధరణి కంప్యూటర్ ఆపరేటర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- జీతాలను రెగ్యులర్గా అందించాలి
- ఏఐటియుసి పేట జిల్లా కార్యదర్శి పి వెంకటేష్



నారాయణపేట,మార్చి 17,( నగర నిజం ): ప్రభుత్వ తాసిల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ధరణి ఆపరేటర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా కార్యదర్శి పి వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మండల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ధరణి ఆపరేటర్లు దాదాపు 670 మంది పని చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. వీరికి నెలసరి జీతం 11000 రూపాయలు ప్రతి నెల అందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు అనుకూలంగా ధరణి ఆపరేటర్లకు ప్రతినెల రూ 25 వేల రూపాయలకు జీతాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ధరణి ఆపరేటర్లకు నేటికీ 9 నెలలు గడుస్తున్న నెలసరి జీతాలు అందలేదన్నారు. గతంలో పలుసార్లు జిల్లా అధికారులకు వినతి పత్రాలను అందజేసిన పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు కూడా దాదాపు వేతనాలు పెండింగ్లోనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. సకాలంలో కంప్యూటర్ ఆపరేటర్లకు ధరణి ఆపరేటర్లకు ప్రతి నెల జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ఏఐటియుసి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆపరేటర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఆశాలకు కనీస వేతనం రూ,18 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలి



నారాయణపేట,మార్చి 17. (నగరనిజం): నారాయణపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా ఆశాలకు కనీస వేతనం రూ,18000 నిర్ణయించి అమలు చేయాలని ఐ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు.సోమవారం రోజు నాన్ పేట మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ధర్నాలో వారు మాట్లాడుతూ వారితోషకం పేరుతో ఆశలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు అసెంబ్లీ సమావేశాల్లోనే ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశయాలకు ఏఎన్ఎం పోస్టుల్లో ఇవ్వాలన్నారు, ప్రతి ఆదివారం పండగ సెలవులను అమలు చేయాలన్నారు. ఎంతో పని ఒత్తిడితో పని చేస్తున్న ఆశయాలకు కనీస వేతనం అమలు చేయకపోవడం దారుణమని విమర్శించారు పారితో ర్తోషికంతో సంబంధంలేని అనేక పనులు ఆశలకు అప్పజెపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇంతకుముందు అర్బన్ హెల్త్ సెంటర్ నుంచి ఎమ్మార్వో ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ ర్యాలీగా వచ్చారు వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం ఉప తాసిల్దార్ రామకృష్ణ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు రాధిక నర్మద, నాగమణి, లక్ష్మి, అనురాధ తదితరుల తో పాటు 80 మంది ఆశలు పాల్గొన్నారు.

# ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయించాలని డిమాండ్
- సీఐటీయూ మండల కన్వీనర్ సీఎచ్.బుగ్గరాములు
- ఇబ్రహీంపట్నం తహాశీల్దార్ సునీతకు ఆశాల వినతి



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ. 18 వేల ఫిక్సుడు వేతనం నిర్ణయించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు మాట్లాడుతూ... అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రూ.18 వేల వేతనం నిర్ణయించి ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా గ్రామాల్లో పేదలకు ఆరోగ్య సేవలు చేస్తున్న ఆశలకు ఉద్యోగ భద్రత లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలిపారు. ఆశాలకు రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేసి మరణించిన ఆశలకు మట్టి ఖర్చులు 50 వేలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు. బడ్జెట్ సమావేశాలు ఆశా వర్కర్లకు ఫిక్సుడు వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు మణెమ్మ, సుకన్య, నాగమణి, అండాలు, పావని, మాధవి, మంగ, జంగమ్మ, భాగ్యలక్ష్మి, శశికళ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- జేఎన్యూఆర్ఎం కాలనీలో అంగన్వాడి కేంద్రం లేక ప్రజల అవస్థలు
- అబ్దుల్లాపూర్మెట్ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి శివకుమార్



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : జేఎన్యూఆర్ఎం కాలనీలో అంగన్వాడి కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని జేఎన్యూఆర్ఎం కాలనీ వాసులతో ఆయన సమావేశమయ్యారు. కాలనీ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దాదాపు 15 సంవత్సరాలు గడుస్తున్నా వేల మంది నివాసాలు ఉంటున్న కాలనీలో అంగన్వాడి కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1 కిలో మీటర్ నడుచుకుంటూ అంగన్వాడి కేంద్రానికి వెళ్ళాల్సి వస్తుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్న పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. కాలనీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా అంగన్వాడి కేంద్రాన్ని కాలనీలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నాగమణి, ప్రభాకర్, డేవిడ్, పాష, ప్రతిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్
- ప్రజావాణి కార్యక్రమానికి 72 ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : ప్రజావాణి అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ -40, ఇతర శాఖలకు %-% 32, మొత్తం 72 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి బీఎస్పీ నేతల వినతి



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : ఏప్రిల్ 5, 11, 14 తేదీలలో మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తుర్కయంజాల్ మున్సిపల్ బీఎస్పీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అన్నారు. ఈ మేరకు సోమవారం తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో మార్పు కోసం ప్రజలలో చైతన్యాన్ని నింపడం కోసం తమ జీవితాలనే త్యాగం చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఇలాంటి మహనీయుల జయంతులను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మేధావులు అని కొనియాడారు. మున్సిపాలిటీలో జయంతి ఉత్సవ కమిటీని కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తుర్కయంజాల్ కూడలిలో జీవనోపాధి కోసం పొట్ట చేతబట్టుకొని వచ్చిన దినసరి కూలీలకు రూ.5 రూపాయల భోజన సదుపాయం కల్పించాలన్నారు. మరుగు దొడ్ల సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ బీఎస్పీ ఉపాధ్యక్షులు రాజు, సైదులు, కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో ఇబ్రహీంపట్నం విద్యార్థులు



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్లము, గణిత శాస్త్రము, చరిత్ర విభాగాలకు సంబంధించిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏట నిర్వహించే జిజ్ఞాస పోటీలలో పాల్గొని తమ తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రాజెక్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పర్యవేక్షకులుగా వ్యవహరించిన ఆంగ్ల విభాగాధిపతి డిఎస్ఎస్ఆర్ కృష్ణ, గణిత శాస్త్ర విభాగాధిపతి టి. శ్రీకృష్ణ, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ సి.వి.పవన్ కుమార్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక అభినందించారు ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.సురేష్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి కేరాఫ్‌గా తెలంగాణ

- శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పెంచడానికి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టడం చారిత్రత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాలు ఈ రోజును చారిత్రాత్మక దినంగా జరుపుకుంటారని బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంతో.. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందనే సత్యం నిరూపితమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీకీ కట్టుబడి కులగణన చేపట్టి ఆ రిపోర్టు ఆధారంగా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి దానిని అమోదింపజేయడం జరిగిందని అన్నారు. రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో పెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాలు పక్కన పెట్టి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు అమలు ద్వారా సామాజిక న్యాయానికి కేరాఫ్ గా తెలంగాణ రాష్ట్రము నిలుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని కాంగ్రెస్ చరిత్ర సృష్టించిందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. దేశ వ్యాప్త కులగణనకు వెంటనే శ్రీకారం చుట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- లబ్ధిదారుల ఇండ్లకు తాళాలు వేయడం సరైంది కాదు
- ఇండ్లు కేటాహించకుండ కాలయాపన చేయడం సమంజసం కాదు
- పేదలకు ఇండ్లు కేటాయించేంత వరకు పోరాటం చేస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య
- ఇబ్రహీంపట్నం ప్రజావాణిలో ఎంపీడీఓకు ఫిర్యాదు



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : ఎన్నికల ముందు పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పజెప్పకపోవడం ఏమిటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య ప్రశ్నించారు. పేదలకు కేటాయించిన ఇండ్లను అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల తాళాలు పగలగొట్టి వెళతామని హెచ్చరించారు. మంచాల మండలం నోముల సమీపంలో 96 మంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు చేసిన వాటిని పేదలకు అప్పయ్యప్పక పోవడంపై నిరసనగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వెంకటమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. నోముల రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 100లో నిర్మించిన 96 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంచాల మండలం నోములకు చెందిన 31మంది, మంచాలకు చెందిన 30మంది, లింగంపల్లికి చెందిన 30 మంది, చెన్నా రెడ్డిగూడకు 5 మంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత శాసనసభ ఎన్నికల ముందు కేటాయించారని చెప్పారు. కానీ పేదలకు కేటాయించిన ఇండ్లను ఇప్పటి వరకు అప్పజెప్పలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని పేదలకు కేటాయించడంలో మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎప్పటికె తహసిల్దారుతో పాటు జిల్లా కలెక్టరేట్లో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆర్డీవో ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేదలకు కేటాయించిన ఇండ్లను అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దఫ దఫాలుగా అధికారులకు వినతులు ఇస్తూనే ఉన్నామన్నారు అయినా ప్రభుత్వం స్పందించకపోతే తమకు కేటాయించిన ఇండ్ల తాళాలు పగలగొట్టి గృహప్రవేశాలు చేస్తామని హెచ్చరించారు. 96 మంది పేదలకు ఇండ్లు కేటాయించే వరకు అన్ని రాజకీయ పక్షాల నాయకులను కలుపుకొని పోతామని తెలిపారు. ఏదేమైనా పేదలకు న్యాయం జరిగే వరకు సమిష్టి ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పల్లాటి జగన్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ పరమేష్, దంచుక భిక్షపతి, సీపీఐ(ఎం) మంచాల శాఖ కార్యదర్శి గడ్డం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్ల గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చి 17 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తూరు మండలం మాజీ జడ్పిటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, హాజరై సిసి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, మరియు షాద్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీసోషల్ మీడియా కోకవాడినేటర్ శ్రీకాంత్ రెడ్డి మరియు పెంజర్ల మాజీ ఎంపీటీసీ అంజమ్మ, మాజీ ఉప సర్పంచ్ కె రమేష్, ఎర్రోళ్ల జగన్, కె రవి, పి యాదయ్య, యం శివ, ప్రేమ్ కుమార్, ఉస్మాన్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏ బి వి పి ఆధ్వర్యంలోధర్నా



హైదరాబాద్ మార్చి 17 (నగరనిజం న్యూస్ )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, సికింద్రాబాద్ జిల్లా, బేగంపేట్ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పీజీ కాలేజీ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్ మాట్లాడుతూరేపు ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ 15 శాతం నిధులు కేటాయించాలిరాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యశాఖ మంత్రిని నియమించాలి, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి అన్ని డిమాండ్ చేసారు...సికింద్రాబాద్ జిల్లా కన్వినర్ చెర్క. బాలు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్, మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలియూనివర్సిటీలో ఉన్న అన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రేగ్యులరైజ్ చేయాలియూనివర్సిటీలో (సికింద్రాబాద్ పీజీ కాలేజీలో) విద్యార్థులకి హాస్టల్ వసతి కల్పించాలి.నూతన భవనాలు నిర్మించాలి..విద్యార్థుల గొంతు నొక్కుతూ, విద్యార్థుల హక్కులను కాలరాస్తు ఓయూ వీసీ తీసుకోచ్చిన సర్క్యులర్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలి అన్ని డిమాండ్ చేసారు.సిటీ ఎస్ఎఫ్ఐ కన్వీనర్ పాండురంగ్ మాట్లాడుతూ విద్యారంగానికి 15% నిధులు కేటాయించి పెద్ద పీట వేయాలని , పెండింగ్ లో 8000 కోట్ల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అభి, జ్యోష్న, శివాని, పవన్, కృష్ణ, శ్రీకాంత్, రవి, రాజు, అబిలాష్, ప్రసాద్, పరమేష్, అలిఫియా, అంకిత, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల కరువు బత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- తెలంగాణ ఉద్యోగుల సంఘం కేంద్ర సంఘం డైరీ 2025 ఆవిష్కరణ సభ డిమాండ్





హైదరాబాద్ మార్చి 17 (నగరనిజం న్యూస్ )తెలంగాణ ఉద్యోగుల సంఘం కేంద్ర సంఘం డైరీ 2025 ఆవిష్కరణ సభ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు ఏ . పద్మాచారి, గౌరవ అతిథిగా పాశం యాదగిరి విచ్చేసి డైరీ ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జరిగిన సమావేశంలో సభ పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. కరువు బత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వేతన సవరణ సంఘం నివేదికను 1-7-23 అమలు చేయాలని, ఉద్యోగులు మరియు పింఛన్దారులకు రావాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జీవో నెంబర్ 315 ను రద్దు చేసి రాష్ట్రపతి ఉత్తర్వులను పునసమీక్షించాలని, సాధారణ బదిలీలను బదిలీ షెడ్యూల్ను విడుదల చేయాలని, ధీర్ఘ కాలంగా ఒక దగ్గర పనిచేస్తున్న ఉద్యోగ బధిలను చేపట్టాలని, కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో క్యాడర్ స్ట్రెంత్ ను ప్రకటించి అందుకు అనుగుణంగా ఖాళీలను భర్తీ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అలాగే ఉద్యోగుల ఆరోగ్య ట్రస్ట్ కు ఉద్యోగ సంఘానికి చెందిన ఒక నాయకున్ని చైర్మన్ గా నియమించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయపన్ను నుండి ఉపశమనం కల్పించాలని, 20 లక్షల వరకు ఆదాయం పనుండి మినహాయింపు కలిగించేలా స్లాబ్ రేటును సవరించాలని, పనిభారం పెరిగినందున ఉద్యోగ నియామకరణం చేపట్టి వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ను పునరుద్ధరించాలని పరుగు సేవలు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏజెన్సీల ద్వారా వేతనాలు ఇచ్చే విధానానికి స్వస్తి చెప్పి వారికి ప్రభుత్వం ద్వారానే నేరుగా వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకరణం వెంటనే పూజ చేయాలని వారానికి ఐదు రోజులు పని దినాలు అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎం రవీందర్ కుమార్, ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి, అడ్వైజర్ పి పవన్ కుమార్ గౌడ్, సుధన్ రెడ్డి ,సాయి రెడ్డి, పి కృష్ణమూర్తి, డాక్టర్ బి శంకర్ గౌడ్, కృష్ణారావు, సురేందర్, డాక్టర్ షరీఫ్, మధుసూదన్ రెడ్డి, షణ్ముఖ చారి, కుమారస్వామి, విజయకుమార్, మహిళా ప్రతినిధులు జి పద్మ శ్రీ, నిర్మల తో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

# రాంచంద్రపురం జడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణి



మార్చి, 17,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా రాంచంద్రపురం జడ్పీహెచ్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేసిన పండుగ సాయన్న సామజిక సేవా సంస్థ సమితి.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు,పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ మహబూబ్ నగర్ రూరల్ మండల్ అధ్యక్షుడు పద్మ నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్,యంఈఓ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.అదేవిదంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వైద్యానికి దీటుగా పాలమూరు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

- 10 లక్షల ఖర్చు అయ్యే శస్త్ర చికిత్సను ఉచితంగా చేసిన ప్రభుత్వ వైద్యులు
- ఆధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సంపత్ కుమార్



మార్చి,17, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్ ఆసుపత్రి లో జనరల్ సర్జరీ విభాగం మరియు ఈఎన్టి విభాగం లో జరుగుతున్న సర్జరీల గురించి మీడియా సమావేశంలో సోమవారం తెలియజేశారు.ఈ సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ కోటకదిర గ్రామానికి చెందిన 45 సంవత్సరాల వయసు గల లక్ష్మమ్మ కడుపునొప్పితో ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగంలో 25.02.2025 తేదీన అడ్మిట్ అయ్యారు.జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సునీల్ కుమార్ గారి నేతృత్వంలో ఆమెకు తగిన పరీక్షలు నిర్వహించి కడుపులో కంతి ఉందని గుర్తించారు.కాగా 12.03.2025 న ఆమెకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి కంతిని తొలగించారు ఆమె పూర్తిగా కోలుకొని సోమవారం రోజు 17.03.2025 డిశ్చార్జ్ అవ్వబోతుంది.జనరల్ సర్జరీ శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందండా.మాధవి,అనస్థీషియా విభాగాధిపతి వారి వైద్య బృందం, డా.గాయత్రి,అసోసియేట్ ప్రొఫెసర్,డా.రహీమ్,డా.జగన్,డా. వంశి,డా.సాయి చరణ్,డా.విజేత పాల్గొన్నారు.అదే విధంగా కరీంనగర్ జిల్లాకి చెందిన 42 సంవత్సరాల ఇషయ్య అనే వ్యక్తి చెవి ఇన్ఫెక్షన్తో ఈఎన్టి విభాగంలో అడ్మిట్ అయ్యాడు.ఈఎన్టి విభాగాధిపతి డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ నేతృత్వంలో రోగికి కావాల్సిన పరీక్షలు నిర్వహించగా చెవి వెనకాల ఎముక భాగంలో ఇన్ఫెక్షన్ ఏర్పడి అది బ్రెయిన్ వరకి వ్యాప్తి చెందిందని గుర్తించారు.అనంతరం 12.03.2025 న అతనికి అనే అత్యంత అరుదైన శస్త్ర చికిత్సని ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా నిర్వహించారు. ఈఎన్టి శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందం డా.మాధవి,అనస్థీషియా విభాగాధిపతి వారి వైద్య బృందం, డా.శ్రీకాంత్,అసోసియేట్ ప్రొఫెసర్డా. వైష్ణవి,అసిస్టెంట్ ప్రొఫెసర్డా. రమేష్,అసిస్టెంట్ ప్రొఫెసర్ఓటి ఇన్చార్జి నర్స్ పాల్గొన్నారు.ఈఎన్టి విభాగంలో జరిగిన శస్త్ర చికిత్సకు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని,అలాంటి శస్త్ర చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించామని పేర్కొన్నారు.ఇలాంటి ఎన్నో అధునాతన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్ డెంట్ తెలియజేశాడు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

- మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి
- ఐఎన్టియుసి ఎస్ డబ్లుయు పట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : కార్మికుల సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యునియన్ కార్పొరేషన్ ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఎస్ డబ్లుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు జి అబ్రహం, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డిల సమక్షంలో సోమవారం ఈ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో ఐఎన్టియుసి జండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్టీసీ డిపో కార్మికులకు ఐఎన్టీయూసీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు కార్మిక చట్టాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పోరాడుతోందని చెప్పారు. ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం డిపో గౌరవ అధ్యక్షులుగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్, డిపో అధ్యక్షులుగా ఎండీ సిరాజ్, కార్యదర్శిగా పరమేష్, కోశాధికారిగా బాలకిషన్, మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ కల్పన, సహా కార్యదర్శులుగా పి సునీత, జోనల్ కమిటీ సభ్యులుగా యాదగిరి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్, శ్యామ్ లాల్, సొప్పరి రవికుమార్, ఐఎన్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లాటీ భాస్కర్, నాయకులు తోట మనోజ్, సాయికుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

18 మంగళవారం,మార్చి,2025

# ఇందిరమ్మ కమిటీ సభ్యుని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, మార్చి,17,(నగర నిజం): భూంపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఏదూరి బాలరాజు ను పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ తాను అండగా ఉంటానని ఎవరు అధర్య పడద్దని బాలరాజు కోరుకునే వరకు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, జిల్లా నాయకులు చెరుకు అమర్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కూడావెల్లి చైర్మన్ ఊశయ్య గారి రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లన్న గారి మహి సురేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షుడు అబ్బుల లోకేష్ గౌడ్, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు, పుల్లని ఎల్లయ్య, దామోదర్ గౌడ్, బాల్తే వెంకటేశం, భూపతి రెడ్డి,ఐరేని సాయి గౌడ్, కూతురి చందు, తిప్పన బోయిన స్వామి, పోతార ముత్యాలు, కటికే రాజు, తేజ తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, మార్చి,17,(నగర నిజం): భూంపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల సిసి రోడ్డు మరియు 2 లక్షల రూపాయల బోరు మోటర్ ప్రారంభం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అక్బర్ పేట భూంపల్లి మండల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందించి మండలాన్ని అని రంగాలలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, జిల్లా నాయకులు చెరుకు అమర్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కూడావెల్లి చైర్మన్ ఊశయ్య గారి రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లన్న గారి మహి సురేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షుడు అబ్బుల లోకేష్ గౌడ్, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు, పుల్లని ఎల్లయ్య, దామోదర్ గౌడ్, బాల్తే వెంకటేశం, భూపతి రెడ్డి,ఐరేని సాయి గౌడ్, కూతురి చందు, తిప్పన బోయిన స్వామి, పోతార ముత్యాలు, కటికే రాజు, తేజ తదితరులు
పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

- 15,850/- వేల రూపాయలు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి, 17,(నగర నిజం): గజ్వేల్ పట్టణం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమీపంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి 05 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు ఒక వ్యక్తి పారిపోయినాడు వారి వద్ద నుండి 15,850/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు,

గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

1 జిల్లా జహంగీర్ తండ్రి మల్లయ్య
2 సామర్లపల్లి ప్రశాంత్ తండ్రి నరసయ్య
3 పెద్ద కుర్మా రాయుడు తండ్రి మల్లయ్య
4 కొక్కొండ కృష్ణమూర్తి తండ్రి భూమయ్య
5 మండల దేవేందర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి

అందరి నివాసం ఆర్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్ పట్టణం పరారీలో ఉన్న వ్యక్తి పేరు శేఖర్ గ్రామం కిష్టాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారు లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# మహిళపై జరుగుతున్న అత్యాచారాలను ప్రభుత్వాలు నియంత్రించలేకపోతున్నారు

- వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి




ఖమ్మం : మార్చి 17, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం నగరంలో సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా సమావేశంలో కటకం లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి పాల్గొని మాట్లాడారు . రాను రాను సమాజం ఏమైపోతుందో ఇంకా వ్యక్తులలో మార్పు రావడం లేదు మహిళలు ఒంటరిగా బయటికి రావాలంటే భయపడుతున్నారు . ఇప్పటికీ కూడా మహిళలకు స్వేచ్ఛ అనేది లేకపోవడం చాలా బాధాకరం . పసిపిల్లల దగ్గర నుండి 70 ఏళ్ల ముసలి వాళ్ళ పై కూడా అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి . చట్టాలు ఎన్ని వచ్చినా నియంత్రించలేకపోతున్నారు ఇప్పుడున్న సమాజంలో మహిళలు తమ కుటుంబాలను చూసుకుంటూ బయటికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ జీవన ఉపాధి కోసం కష్టపడుతున్నారు . అయినప్పటికీ ఇంకా చాలా అత్యాచారాలు ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి ప్రభుత్వం వారు వీటిపై ఇంకా చర్యలు కఠినంగా తీసుకోవాలి మహిళలకు రక్షణ కల్పించాలి అని అన్నారు . అలాగే ఇప్పుడున్న పరిస్థితుల్లో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి భార్యాభర్తలు ఎంత కష్టపడుతున్న అవి ఎటు సరిపోని పరిస్థితుల్లో ఉన్నారు ప్రజలు కనుక ప్రభుత్వం నిత్యవసరసరుకులపై రేట్లు తగ్గించాలని కోరారు . అలాగే వృద్ధులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్లు కూడా పెంచుతామన్నారు కానీ అవి ఇప్పటివరకు ప్రభుత్వం వాటిని అమలు చేయలేదు . కాబట్టి పింఛన్ల మీదనే బతుకుతు ఎంతోమంది వాటి కోసమే ఎదురుచూస్తున్నారు . కాబట్టి ప్రభుత్వం తక్షణమే తను పెంచుతానన్నవి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు . అలాగే కొత్త అప్లికేషన్లు కూడా తక్షణమే రేషన్ కార్డులు కానీ కొత్త పెన్షన్లు కానీ అమలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం నాయకులు చిప్ప సత్యవతి భూక్యా మణి ఇనుప నూరి నాగలక్ష్మి తిప్పర్తి రమ్య కామన అనంతలక్ష్మి భవాని ఖమ్మం జిల్లా ఉమెన్ రైట్స్ అధ్యక్షులు మంచు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .




# సాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్ ఎంపీడీవోలకు రైతుల వినతి



ఖమ్మం : మార్చి 17:( నగర నిజం ప్రతినిధి): నేలకొండపల్లి నందిగామ కత్తువ ఆయకట్టు లోని చివరి భూములకు సాగునీరు అందించి ఆదకోవాలని పలువురు రైతులు అధికారులను వేడుకున్నారు. మండలం లోని సదాశివాపురం, పాతకొత్తూరు, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన పంట పోలాలను మండల అధికారులు సోమవారం పరిశీలించారు. ఎండుతున్న పంట పొలాలను పొలం గట్ల పై నడుస్తూ...బురదను దాటుకుంటూ వెళ్లి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు మరో రెండు తడుల నీటిని అందిస్తే తప్ప పంట చేతికి రాదని రైతులు అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జె. మాణిక్యాలరావు ఎంపీడీఓ యం.యర్రయ్య లు మాట్లాడు తూ ప్రభుత్వం ప్రకటించిన వారబంధీ విధానం ద్వారా వచ్చే నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటిని ఎక్కడా కూడ వృధా చేయవద్దని పేర్కొన్నారు. రైతులు క్రమ పద్దతిలో నీటిని వినియోగించుకుని పంట దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ కె.రామారావు, ఇరిగేషన్ ఏఈ నరేష్, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

- ఆరుట్ల సీపీఐ(ఎం) గ్రామ శాఖ డిమాండ్
- మంచాల ఎంపీడీఓకు వినతి పత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అర్హులైన పేదలకు ఇవ్వాలని ఆరుట్ల సీపీఐ(ఎం) గ్రామ శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంచాల ఎంపీడీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వచ్చిన లిస్టులో అవకతవకలు జరిగాయని తెలిపారు. భూమిలేని అర్హులైన పేదలకు దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పేదలను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు మార బుగ్గరాములు, గ్రామ కార్యదర్శి డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, కార్యదర్శి బోయపల్లి అంజయ్య, సీఐటీయూ నాయకులు శేకర్, రైతుసంఘం నాయకులు అశోక్, మంకు మహేందర్, శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ హాస్పిటల్ యాజమాన్యం
- ఇఫ్తార్ కు ముస్లిం సోదరులకు స్వాగతం పలికిన డాక్టర్ సందీప్
- ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు
- స్వయంగా భోజనం వడ్డించిన డాక్టర్ సందీప్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 17 నగర నిజం : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రీ బాలాజీ ఆస్పటల్ డాక్టర్ సందీప్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి డాక్టర్ సందీప్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు కోసం వచ్చే ముస్లిం సోదరులకు ఆయన ఘన స్వాగతం పలికారు. ముందుగా మసీదులో ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఇఫ్తార్ కావలసిన వంట సామాగ్రిని డాక్టర్ సందీప్ చేతుల మీదగా నిర్వాహకులకు అందించారు. అనంతరం బాలాజీ ఆస్పటల్ ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్లేస్ లో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు హాజరయ్యారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలు అందజేసి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఇఫ్తార్ విందు సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలు విడిచే ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ప్రజ్ఞాపూర్ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి,17,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గణపతి దేవాలయంలో ప్రతినెల నిర్వహించే సంకట చతుర్థి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది. అనంతరం ఎల్ల వెంకటేశం దంపతులు పెళ్లి రోజు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ప్రభు ,సాయిరెడ్డి, మహిపాల్ రెడ్డి, ఎల్ల వెంకటేశం, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




చౌటుప్పల్ మార్చ్ 17 (నగర నిజం) : చౌటుప్పల మండల పరిధిలోని కొయ్యల గూడెం దీప్తి పాఠశాల 2010-11 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు అశోక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని కొంగరి వేణు కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక చోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.పది హేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరి కొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనంలో పన్నాల మధుసూదన్ రెడ్డి, ఉషశ్రీ,మౌనిక,అరుణ,జ్యోతి,రజిత, మాధవరెడ్డి సుభాష్ రెడ్డి సందీప్ హరీష్ ఉపేందర్ సురేష్ శ్రీను నరసింహ శ్రీకాంత్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజావాణికి 144 ఫిర్యాదులు

- ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 17 నగర నిజం: వికారాబాద్ జిల్లాలో నిర్వహించే ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 144 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి ప్రమాణ స్వీకారం





చౌటుప్పల్ మార్చ్ 17 (నగర నిజం) : చౌటుప్పల్ స్థానిక శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవాలయం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి సమక్షంలో చైర్మన్ ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల, రవి గౌడ్, తూర్పాటి నరసింహ లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాపై నమ్మకంతో ఈ యొక్క రామాలయం చైర్మన్ గా ధర్మకర్తలను ఎన్నిక చేయడంలో సహకరించినందున మరింత బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి పాటు పడతామని ఈ సందర్భంగా చౌటుప్పల్ ప్రాంత వివిధ రాజకీయ నాయకులు వ్యాపారస్తులు పుర ప్రముఖులు దేవాలయాభివృద్ధికి సహకరించాలని కోరారు. సీతా రామ చంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తల ఎన్నిక కు సహకరించిన వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ సంద గల్ల విజయ, బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా సోమవారపు సత్తయ్య గుప్తా, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, బడుగు శ్రీరాములు, పోలోజు రాజు, అమ్మానాన్న పుణ్యక్షేత్రం వ్యవస్థాపకులు గట్టు శంకర్, పాశం సంజయ్ బాబు, బొంగు జంగయ్య గౌడ్, కోసనం రామిరెడ్డి ఉష్కాగుల రమేష్ గౌడ్ రావుల స్వామి, కేతరాజు అచ్చయ్య, బడుగు బాలరాజు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, చింతల తిరుమలరెడ్డి, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, లింగాల లింగస్వామి గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, దేప రాజు, చెరుకు లింగస్వామి గౌడ్, పందుల రాజేష్ గౌడ్, బొబ్బిలి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, బొబ్బిళ్ళ సామ్రాట్, బండమీద ఎల్లయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి,చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, గోష్క బిక్షపతి, గోష్క అంజయ్య, నాంపల్లి శ్రీనివాస గుప్తా, కంచరకుంట్ల రామ్ రెడ్డి, పస్తం గంగరాములు, చిరంజీవి పాక, చింతకింది అంజయ్య గౌడ్, నాగభూషణ్ చారి, అనుముల శ్రీనివాస్, గోశిక రవి, ఉడుగు రమేష్ గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పబ్బు శిరిగౌడ్, దాకోజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన స్టూడెంట్ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు“వెంపటి సైదులు” ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## జగనాధపురంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు





జగనాధపురం, మార్చి 17 (నగర నిజం): ముస్లిం సోదరుల పవిత్ర నెల రంజాన్ సందర్భంగా స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా మసీదుకు చేరుకున్న భక్తులు ఉపవాస దీక్షలు పాటించి, పవిత్ర ఖురాన్ శ్లోకాలను మత పెద్దల ద్వారా వినిపించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ విద్యార్థి సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు, స్థానికులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన స్టూడెంట్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంపటి సైదులు, బీ సీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్, బీ సీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద మల్లికార్జున్ యాదవ్, ముస్లిం కమిటీ అధ్యక్షులు షేక్ సైదా, ట్రెజరర్ ఖాదర్ గౌస్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కళలను ప్రోత్సహిస్తూ ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు



- ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్/నగర నిజం : చేనేత కళలను ప్రోత్సహించేందుకు ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “చేనేత వస్త్రాలు మన నేతన్నల కళా నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తాయి. నాణ్యమైన పని తీరుతో పాటు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయి. చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా మన పూర్వీకుల సంప్రదాయాన్ని కాపాడటమే కాకుండా, వేలాది చేనేత కార్మికులకు జీవనోపాధిని అందించగలుగుతాం” అని అన్నారు. అంతేకాకుండా, “ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించేందుకు ప్రోత్సాహం కల్పించాలని, మన నేతన్నలకు అండగా నిలవాలని” ఆయన పిలుపునిచ్చారు. చేనేత కార్మికుచేనేత కళను ప్రోత్సహించేలా మరింత మందిలో అవగాహన పెంచే దిశగా ఈ ప్రచారం కొనసాగాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆకాంక్షించారు.

# ప్రజలకు నాణ్యమైన ఇసుకను అందించేందుకు కృషి

- దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దు
- ప్రజలంతా ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- అబ్దుల్లాపూర్మెట్ లో సాండ్ బజార్ ప్రారంభం







ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) :ప్రభుత్వం ప్రజల వద్దకు చేరువలో భాగంగా ఇల్లు కట్టుకోవడానికి నాణ్యమైన ఇసుక అందించేందుకు ప్రజలకు సాండ్ బజార్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావత్ తో కలిసి అబ్దుల్లాపూర్మెట్ లో ప్రజలకు నాణ్యమైన ధరలు అందుబాటులో ఉండేందుకు సాండ్ బజార్ ను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దళారులు వారి ఇష్టానుసారం రేట్లు పెంచుతూ మోసాలకు పాల్పడుతున్నారని దీనిని గమనించిన ప్రభుత్వం సన్నా ఇసుకకు రూ.1800/-లకు అదే విధంగా దొడ్డు ఇసుకకు రూ.1600/-లకు చొప్పున ఆన్లైన్లో బుక్ చేసినట్లయితే వారికి ఇసుక పంపడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ నుండి తీసుకెళ్ళే రవాణా చార్జి అదనంగా ఉంటుందని తెలియజేశారు. ఈ ఇసుక 365 రోజులు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావత్ మాట్లాడుతూ... ఇష్టానుసారం రేట్లు పెంచుతూ ప్రజలకు ఇసుకను అందుబాటులో లేకుండా ఎక్కువ ధరకు అమ్మడాన్ని అరికట్టుటకు ప్రభుత్వం ధర నిర్ణయించిందని అన్నారు. టీజీఎండీసీ ద్వారా హైదరాబాద్ నగరానికి మూడు ప్రాంతాల్లో సాండ్ బజార్లను ఏర్పాటు చేసిందని అందులో మొదటిది అబ్దుల్లాపూర్మెట్లో నేడు ప్రారంభించుకున్నామని తెలిపారు. ప్రజలకు సులభతర పద్ధతిలో మైనింగ్ శాఖ సహకారంతో ఈ సాండ్ బజార్లను ఏర్పాటు చేస్తున్నారని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దీనితో దళారులకు అవకాశం లేకుండా చట్టపరంగా అందరికీ తక్కువ ధరలకు ఇసుక లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి సుశీల్ కుమార్, ఏడీ మైన్స్ నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పండుగుల రాజు, బిల్డర్లు స్థానికులు, లారీ యజమాను తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

- ఉట్కూర్ ఎస్ఐ కృష్ణంరాజు



నారాయణపేట,మార్చి 17, (నగర నిజం): నారాయణపేట జిల్లాలోని ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తేది:05.03.2025 నాడు ఉట్కూరు చెరువు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఉట్కూరు కానిస్టేబుల్ పట్టుకోగా ట్రాక్టర్ ఓనర్ చాకలి శ్రీను కానిస్టేబుల్ పై దాడి చేసి ట్రాక్టర్ ను తీసుకువెళ్లాడు. అట్టి కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు చాకలి శ్రీను పై కేసు నమోదు చేసి ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

# దళితుల ఆశాజ్యోతి బంగారు లక్ష్మణ్ ఘనంగా జయంతి వేడుకలు



హైదరాబాద్ / నగరనిజం : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ బంగారు లక్ష్మణ్ జయంతిని పురస్కరించుకుని మాజీ శాసన సభ్యుడు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సంఘటన మహామంత్రి చంద్రశేఖర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి కుమార్, జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్వర్గీయ బంగారు లక్ష్మణ్ దళిత సంక్షేమం కోసం చేసిన విశేష కృషిని స్మరించుకుంటూ, ఆయన ఆశయాల మార్గదర్శకత్వంలో ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శులు క్రాంతి కిరణ్, మొగిలయ్య, కాసిపేట శివాజీ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం, రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, అధికార ప్రతినిధి కొండూరి మనోహర్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ సహా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత ఉపాధ్యాయులపై అన్యాయ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

● ఎం ఎస్ ఎఫ్ - తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ




వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 17(ఎర్రమను బాలరాజు)వనపర్తి: పాన్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర హైస్కూల్)లో పనిచేస్తున్న దళిత ఉపాధ్యాయులపై విధించిన తొలగింపును (సస్పెన్షన్) రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)లకు వినతి పత్రం సమర్పించాయి. స్కూల్ వార్షికోత్సవ (పాఠశాల వార్షికోత్సవం) వేడుకల అనంతరం తప్పుడు ఆరోపణలతో కొందరు ఉపాధ్యాయులను తొలగించడం (సస్పెండ్ చేయడం) అన్యాయమని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఈ నెల 15న పాఠశాలకు వెళ్లి అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి వాస్తవాలను తెలుసుకున్నట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఉపాధ్యాయులపై విధించిన వివరణ కోరే నోటీసులను (షోకాజ్ నోటీసులు) కూడా వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**● ఏం జరిగింది?**

వార్షికోత్సవ వేడుకల్లో కొందరు విద్యార్థులు శాస్త్రీయ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తించారని, ఉపాధ్యాయులు వారిని మందలించారని సమాచారం. అయితే, కొంతమంది స్వప్రయోజనాల కోసం విద్యార్థి సంఘాలను రంగంలోకి దించి తప్పుడు ఆరోపణలు చేయించారని ఆరోపణలు ఉన్నాయి. విచారణ లేకుండానే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం అన్యాయమని విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి.

**● తొలగింపుల వెనుక రాజకీయ కుట్ర?**

ఈ చర్య వెనుక రాజకీయ కుట్ర కోణాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి, ఉపాధ్యాయులను నిందించేందుకు ఎవరు కుట్ర పన్నారో వెలుగులోకి తేవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. "పాఠశాలలో ఎప్పుడూ ఫిర్యాదులు లేని, నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గం. న్యాయం జరిగేలా అధికారులు వెంటనే స్పందించాలి" అని విద్యార్థి సంఘాల నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్య కార్తీక్ మాదిగ (ఎమ్ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు), పవన్ కుమార్ (పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు), దాస్ (బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి), కళ్యాణ్ (మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు), రాహుల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలు కోసం కాంగ్రెస్ సర్కార్ నిరంతరం కృషి చేస్తుంది

## మహేశ్వరం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




మహేశ్వరం మార్చ్ 17 (నగరనిజం) :రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ సర్కార్ నిరంతరం పాటు పడుతుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల్ పరిషత్ కార్యాలయ మందిరంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా సభావత్ కృష్ణ నాయక్ వైస్ చైర్మన్ గా సిహెచ్ యాదయ్య తోపాటు కమిటీ డైరెక్టర్ తో ప్రమాణ స్వీకారా కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతు సోదరులకు ఏ విధంగానైనా మేలు చేయాలనే దృక్పథంతో పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడానికి మనమందరం భాగస్వాములమై ప్రభుత్వానికి సహకరించాలని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా రైతులు తమ భూములు కోల్పోతూ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా కృషి చేయడం ఎంతో అభినందనీయమని ఆయన రైతులను అభినందించారు. రంగారెడ్డి జిల్లా ప్రాంతానికి పరిశ్రమలు రావాలనే దృక్పథంతో రైతులు భూములను ఇచ్చి ఉపాధి అవకాశాలు లభించే విధంగా రైతులు కృషి చేయడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. ఈ ప్రాంతానికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే పరిశ్రమలు రావాలి అందుకు రైతులు మరింత ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు మత్తుల రఘుపతి దేప భాస్కర్ రెడ్డి గోపాల్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంగరిగళ్ల లాజర్ కప్పాటి పాండు రంగారెడ్డి స్వర్ణగంటి సుభాష్ మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వత్తుల నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి రూ,51 విరాళం



నారాయణపేట, మార్చి 17,( నగర నిజం ): శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి పోలాండ్ తెలుగు అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ చంద్రబాను గారు 50001 అక్షరాల యాభై వేల ఒక్క రూపాయి అడ్వకేట్ శ్రీ అయ్యప్ప ద్వారా వీరశైవ లింగాయత్ పట్టణ అధ్యక్షుడు శ్రీ జగదీశ్వర్ మాజీ సర్పంచ్ గారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ పరమేష్ వీరశైవ లింగాయత్ మండల గౌరవ అధ్యక్షుడు శ్రీ బసవరాజు గారు మండల అధ్యక్షుడు శ్రీ తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో మహిళ అదృశ్యం



నాగోల్/నగరనిజం: నాగోల్ సాయి నగర్ కాలనీ చెందిన నామిని జ్యోతి (48) అదృశ్యమయ్యారు. ఆమె భర్త నామని హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె ఇంట్లో ఎవరికి ఏమి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. బంధువులు, పరిచయస్తులను సంప్రదించినా ఆమె ఆచూకీ లభించలేదని, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోందని భర్త పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ ప్రారంభించినట్లు నాగోల్ సీఐ తెలిపారు.

# సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక




హయత్ నగర్/నగరనిజం: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం 6వ సర్వసభ్య సమావేశం ఆదివారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. ఎన్నికల్లో జలగం సందీప్ అధ్యక్షుడిగా, చెరుకూరి మధుకర్ ప్రధాన కార్యదర్శిగా, కె. మౌనిక ఉపాధ్యక్షురాలిగా, సురేష్ సంయుక్త కార్యదర్శిగా, సుజాత కోశాధికారిగా ఎన్నికయ్యారు. అలాగే ఎల్. స్వాతి, టి. మాల్యాద్రి, శ్రీరామ్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి, సంఘ శాశ్వత సలహాదారు డా. శివపురం సుబ్రహ్మణ్యం ఈ విషయాన్ని వెల్లడించారు. అనంతరం ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘ శాశ్వత ఆహ్వానితులు డా. రాకేష్ భవాని సహా పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. సమావేశంలో సంఘ అభివృద్ధి, కళాశాల అభ్యున్నతిపై చర్చించామని నిర్వాహకులు తెలిపారు.

# నర్సుగా పనిచేస్తున్న యువతి అదృశ్యం



నాగోల్: నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేస్తున్న అంకిత (20) అదృశ్యమైన ఘటనపై ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అరకంటి నాగమణి నాగోల్ పోలీస్ స్టేషన్‌లో తన కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం 8:30 గంటల సమయంలో అంకితను ఊరికి రమ్మని చెప్పినట్లు నాగమణి తెలిపారు. అయితే, ఆ తర్వాత నుండి ఆమె ఫోన్ లిఫ్ట్ చేయలేదని, పలుమార్లు ప్రయత్నించినా స్పందించలేదని చెప్పారు. అలాగే, అంకితను తెలిసినవారిని సంప్రదించినా ఎవరికి సమాచారం లేదని పేర్కొన్నారు. అంకిత పని చేస్తున్న ఆసుపత్రి అధికారులను విచారించగా, ఆమె విధులకు హాజరుకాలేదని తెలిపారు. ఆమె నివాసానికి వెళ్లి పరిశీలించగా, మార్చి 16 మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో సొంతూరికి వెళ్తున్నానని తన రూమ్‌మెట్ సౌందర్యకు చెప్పినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలంటూ ర్యాలీ

**మండల అధికారులకు వినతి**



నారాయణపేట,మార్చి 17,( నగర నిజం ): గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలంటూ సోమవారం నాడు మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నారాయణ పేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి ర్యాలీ కార్యక్రమం మరికల్ స్థానిక బస్టాండ్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్ర గాంధీ చౌరస్తాలో కార్మికులను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి రాము మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీ సిబ్బందితో వేతనాలు ఇవ్వకుండా జీపీ కార్మికులతో పనిచేయించడం సిగ్గు సిగ్గు అన్నారు. గతంలోరాష్ట్ర సెంటర్ నుండే వేతనాలు కార్మికుల అకౌంట్ లోకి వేస్తామన్నా రాష్ట్ర ప్రభుత్వంమాట ఇచ్చి ఐదు నెలలు గడుస్తున్నా వేతనాల ఊసు ఎత్తడం లేదన్నారు. కేవలం నెలకు 9500 మాత్రమే ఐదు నెలలుగా ఇవ్వకుంటే కార్మికుల కుటుంబాలను ఎలా పోసించుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జి పి కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి ఆయన డిమాండ్ చేశారు. జిపి కార్మికులకు కనీస వేతనాల జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలి ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని, లేని యెడల భవిష్యత్తు లో సమ్మెకు దిగుతామని తెలియచేస్తు మరికల్ మండల కేంద్రంలో కార్మికుల ర్యాలీ ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని కార్మికులు హెచ్చరించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సూపరిండెంట్ సోమయ్య గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అబ్దుల్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బాలయ్య, శ్రీనివాస్, నాగప్ప, బాలన్న, చిన్నప్ప, రాజు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో అంగన్వాడి కార్యకర్తల మహాధర్నా



నారాయణపేట, మార్చి 17, ( నగర నిజం):ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే సీఎం శ్రీ మోడల్ కేంద్రాలను రద్దు చేయాలి జి వెంకటరామిరెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఐసిడిఎస్ లో నిర్వీరం చేసే పి ఎం శ్రీ మోడల్ అంగన్వాడి కేంద్రాలను తోపాటు నూతన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంట ఉపసంహరించుకోవాలని జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు సోమవారం రోజు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కు దగ్గర జరిగిన మహాధర్నలో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాటివిటీని చేయాలని గుజరాత్ హైకోర్టు తీర్పును అనుసరించి అంగనవాడిలను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్న ఎసిడిఎస్ను నిర్వీరం చేసే కుట్రను పన్నుతున్నదని విమర్శించారు సిఐటియు జిల్లా కార్యదర్శి బాలరాం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అబ్దుల్లాపుర్మేట్ మండలంలో సాండ్ బజార్ ప్రారంభం






అబ్దుల్లాపుర్మేట్/నగరనిజం: అబ్దుల్లాపుర్మేట్ మండలంలో సాండ్ బజార్‌ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి వర్గాలకు తక్కువ ధరకు నాణ్యమైన ఇసుక అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బజార్‌ను ఏర్పాటు చేయించారని తెలిపారు. ఈ ఏర్పాటుతో నిర్మాణ రంగానికి తక్కువ వ్యయంతో నాణ్యమైన ఇసుక అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.ఇసుక కొరతను నివారించేందుకు, మధ్యవర్తిత్వాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్‌లను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే చెప్పారు. దొడ్డు ఇసుక మెట్రిక్ టన్నుకు రూ.1600, సన్న ఇసుక మెట్రిక్ టన్నుకు రూ.1800 ధరగా లభిస్తుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్కువ ధరకు నేరుగా ఇసుక కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.సాండ్ బజార్ ద్వారా ఇసుక సరఫరా వేగంగా జరిగి, అక్రమ రవాణా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టీజీఎండిసి చైర్మన్, ఎండి, అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఇసుక లారీ యజమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడాలో జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైన జరుపుల అశోకుని అభినందించి

**మరింత ముందుకు వెళ్లాలని జాతీయ క్రీడలకు ఎంపికైన క్రీడాకారుడికి ఆర్థిక సాయం**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ.పి.ఎస్**





వనపర్తి : నగర నిజం మార్చి -17: (ప్రతినిధి ఎర్రమను బాలరాజు ) వనపర్తి జిల్లా ఖిల్లాఘనపూర్ మండలం మల్కినంపల్లి గ్రామం దేవరబండ తాండకు చెందిన జరుపుల అశోక్ వాలీబాల్ క్రీడలో గత నెలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించి జరుపుల అశోక్ వాలీబాల్ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికై ఆర్థిక ఇబ్బందుల కారణంగా పోటీలకు దూరంగా ఉన్నట్లు తెలుసుకున్న జిల్లా ఎస్పీ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ.పి.యస్ సహృదయంతో తనవంతుగా (15,000) వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందించి క్రీడా పోటీలకు సిద్ధం కావాలని ప్రోత్సహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.అంగవైకల్యం ఉన్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికవ్వడం అభినదనియమని అన్నారు. జాతీయ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి మన జిల్లా కీర్తిని దశదిశలా చాటాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ క్రీడాకారుని ప్రేరణగా తీసుకొని విద్యార్థులు,యువత తాము ఎంచుకున్న క్రీడలలో ముందుకు కొనసాగాలని ఆయన తెలియజేసారు,ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ, రిజర్వు ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, కార్యాలయ పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# దేశ్ముఖ్ గ్రామంలో స్కూల్ బ్యాగుల పంపిణీ





విజ్ఞాన్ విద్యాసంస్థల సిల్వర్ జూబ్లీ సందర్భంగా పోచంపల్లి మండలం దేశ్ముఖ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 80 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజ్ఞాన్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన 50 మంది వాలెంటర్లు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలు కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజ్ఞాన్ విద్యాసంస్థల సీఈవో ప్రవీణ్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సూరప్ప, స్కూల్ హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక స్పృహ, బాధ్యత పెంపొందిస్తామని వారు పేర్కొన్నారు.





# గుండె సంబంధిత చికిత్స పొందుతున్న బాధితురాలని పరామర్శించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





మహబూబ్నగర్ జిల్లా : నగర నిజం మార్చి 17(ప్రతినిధి ఎర్రమను బాలరాజు)హైదరాబాద్ లోని మెడికవర్ ఆసుపత్రిలో గుండె సంబంధిత చికిత్స పొందుతున్న చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ వారి తల్లి ని సోమవారం నాడు సమాచారం తెలుసుకున ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకొని బాతురాలని పరామర్శించి, డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించాలని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జి ఎం ఆర్ అనంతరం అదే ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పొన్నకల్ గ్రామానికి చెందిన పాండు ని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన ఎమ్మెల్యే జియంఆర్ వారితో పాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ మెన్ పై దాడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కేసు నమోదు చేసిన శివంపేట్ పోలీసులు.**



మెదక్ బ్యూరో/నగర నిజం: శివంపేట్: వివరాల్లోకి వెళితే శివంపేట మండల పరిధిలోని సీతారాం తండాలో అక్రమంగా ఇంటి నిర్మాణం కొరకు విద్యుత్తు వాడడంతో విద్యుత్ లైన్మెన్ , అసిస్టెంట్ వెళ్లి అడగగా విద్యుత్ లైన్మెన్ సిబ్బందిపై దాడి చేసిన సీతారాం పల్లితాండ కు సంబంధించిన రామ్ సింగ్, రాజేందర్ ను కలిసి లైన్ మెన్ పై దాడి చేశారు . అక్రమ విద్యుత్ నిలిపివేగా ఏ రకంగా విద్యుత్తు నిలుపుదల చేస్తావని మాలోతు రాంసింగ్, మాలోతు రాజేందర్ సింగ్ లు. అయినటువంటి విద్యుత్ లైన్మెన్ గూడూరి సురేష్ మరియు సిబ్బందిపై దాడి చేయడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తో శివంపేట పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందని విద్యుత్తు లైన్మెన్ సిబ్బంది మీడియాతో తెలిపారు.

# సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు సతీమణి భౌతిక కాయానికి నివాళులు అర్పించి

**కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్**



నాగర్ కర్నూలు జిల్లా నగర నిజం మార్చి 17(ప్రతినిధి ఎర్రమను బాలరాజు) పెద్దకొత్తపల్లి మండలం సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్ సతీమణి అనూష వనపర్తి పట్టణానికి కుటుంబ సభ్యులతో కలిసి బైక్ పై వెళ్తున్న సందర్భంలో ప్రమాదవశత్తు కిందపడి మరణించడం జరిగింది.ఈ సందర్భంగా మండల నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న యువ నాయకులు జూపల్లి అరుణ్ మండల పరిధిలోని పెద్దకార్పముల గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి మృతిపట్ల కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.వారితోపాటు మండల మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ , మరియు మండల నాయకులు తదితరులు వున్నారు.

# ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.



మెదక్ బ్యూరో /నగర నిజం సంగారెడ్డి జిల్లా. పఠాన్ చెరువు నియోజకవర్గం శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుని కుమారుడు వివాహ రిసెప్షన్ కు హాజరైన ముఖ్యమంత్రి.పటాన్ చెరువులోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుని కుమారుని వివాహ రిసెప్షన్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తదితరులు,ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికారు. నూతన వధూవరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు.

# కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థినిలు.

**కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల హర్షం.**

**సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు కేటాయించినందుకు విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ని కలిసి పుష్పగుచ్ఛం, కృతజ్ఞతలు తెలిపారు.**



మెదక్ బ్యూరో/ నగర నిజం సంగారెడ్డి జిల్లా. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ను, సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి .పి. జానకి దేవి, ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వో ప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకువిద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూకళాశాల లో మౌలిక వసతులు ఏర్పాటు తో మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, ఈఈ, ఈ సెక్షన్ వి. ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సెక్షన్ హెచ్ ఓ డి .ఎస్ ఎన్ పద్మావతి .ఈసీ సెక్షన్ ఇంచార్జ్ హెచ్ ఓ డి. విద్యాసాగర్ . డిపార్ట్మెంట్ మరియు. హాస్టల్ ఇన్చార్జి. .శ్రీనివాస్ గౌడ్.. జగదీశ్వర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అనుమతి లేని లె అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు తప్పవని

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు**



వనపర్తి జిల్లా:, నగర నిజం మార్చి 17 కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నాడు కలెక్టర్ ఛాంబర్ లో ఎల్ఆర్ఎస్ పేమెంట్ల అంశంపై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అని మున్సిపాలిటీల పరిధిలో అనుమతి లేని, అనధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. అటువంటి లేఔట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని, లేకపోతే ఇబ్బందులు తప్పవని చెప్పారు. అనధికారిక ప్లాట్లను రెగ్యులరైజ్ చేయించుకోకపోతే భవిష్యత్తులో వాటిని అమ్ముకోవడానికి కూడా అవకాశం ఉండదని అన్నారు. కాబట్టి అనుమతి లేని ప్లాట్లను తక్షణమే ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచించారు.ఇప్పటికే రూ.1000 కట్టి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ కాల్స్ చేసి తెలియజేయాలని, నోటీసులు కూడా పంపించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించకుండా, నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఫోన్ కాల్స్ చేసినప్పుడు ఎల్ఆర్ఎస్ ప్రయోజనాల గురించి వారికి వివరించాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లను సైతం వేగవంతం చేయాలని, బకాయి దారులకు నోటీసులు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నెలాఖరులోపు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన శివ నూరి శోభన్ గౌడ్



మెదక్ బ్యూరో/ నగర నిజం,సెక్రెటరి లీగల్ సెల్ అథారిటీ, లీగల్ అఫైర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సీనియర్ సివిల్ కోర్టు మరియు జూనియర్ సివిల్ కోర్టు మెదక్ నందు ప్రభుత్వం తరఫున వాదించుటకు శివ నూరి శోభన్ గౌడ్ న్యాయవాదిగా నియామకం పత్రం తీసుకోవడం జరిగిందిఈ సందర్భంగా శివ నూరి శోభన్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## సోమవారం జిల్లా కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలన




మెదక్ బ్యూరో/ నగర నిజం..:సిద్దిపేట 17 మార్చి 2025సోమవారం జిల్లా కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రైమాసిక కాల పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలి. జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి




మెదక్ బ్యూరో/ నగర నిజం:సిద్దిపేట 17 మార్చి 2025 జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**మెదక్ బ్యూరో/ నగర నిజం: శివ కళ్యాణం సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల**

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి కలెక్టర్

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**ప్రజావాణిలో 56 దరఖాస్తుల స్వీకరణ**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ బ్యూరో /నగర నిజంప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు 19, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి-01 పెన్షన్ల మంజూరు దరఖాస్తులు-01, ఉద్యోగ ఉపాధి పై-02 ఇతర సమస్యలపై-33 దరఖాస్తుల మొత్తం 56 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కురుమిద్దలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించండి

- ప్రతి ఇంటికి త్రాగునీరును అందించాలి
- ధరణిలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలి
- పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య
- పలు సమస్యలపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : కురుమిద్ద గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. సర్వేలో వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.అంజయ్య మాట్లాడుతూ...గ్రామంలో కృష్ణా వాటర్ సరిపోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 2025 జనాభా లెక్కల ప్రకారం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఫార్మాసిటిపై ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మాలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు రాక ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అర్హులకు మంజూరు చేయాలన్నారు. ఇండ్ల ప్రక్కనే ఉన్న కోళ్ల ఫారంను దూరంగా తరలించాలన్నారు. పాడి రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. నక్షా బాటలకు ఫార్మా కంపెనీ వాళ్ళు కంచే వేయడంతో రైతులంతా నడవడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు లేక దొంగతనాలు జరుగుతున్నవి, వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామానికి అదనపు బస్సులను కేటాయించాలన్నారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పి.పౌలు, నాయకులు మద్ది సురేష్, గోవర్ధన్, సంజీవ, అంజయ్య, రమేష్, మల్లేశ్, విజయ్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులే.. ఉపాధ్యాయులులైన వేళ



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : విద్యార్థులు చక్కటి క్రమశిక్షణనను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని ఎలిమినేడు హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించారు. తదుపరి పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ... చక్కటి క్రమశిక్షణతో విద్యార్థులు మెలగలన్నారు. క్రమశిక్షణతో చక్కగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు. పాఠశాల విద్యా పునాది లాంటిదని, పునాది బాగుంటే భవనం మన్నికగా ఉంటుందని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాన్ని అలవర్చుకోని, వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఉన్నత లక్ష్యాలతో బాగా చదువుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ తరగతి భోధన అనుభవాలను ఈ సందర్భంగా తెలియజేశారు. తదుపరి చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వపరిపాలన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోషిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మాగూడలో కొనసాగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీ ప్రజలపై శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరినట్లు తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు ఏలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, మాజీ కౌన్సిలర్ ఐలయ్య, టీపీసీసీ సెక్రెటరీ శివకుమార్, కమీషనర్ అమరేందర్ రెడ్డి, యాచారం మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మానవత్వం చాటుకున్న 3 వ బెటాలియన్

## స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థులకు ఆర్థిక సాయం




ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : 3 వ బెటాలియన్ అంధ విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోబానగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థులకు 3 వ బెటాలియన్ సీ కంపెనీ సిబ్బంది కమాడెండ్ సయ్యద్ జమీల్ భాష ఆదేశానుసారం సీ కంపెనీ ఇంఛార్జి సూర్యనారాయణ, ఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో సీ కంపెనీ సిబ్బంది, ఆఫీసర్స్ అందరూ తమకు తోచిన ఆర్థిక సహాయం సమకూర్చి, నిత్యావసర వస్తువులను కమాడెండ్ సయ్యద్ జమీల్ భాష చేతుల మీదుగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వందనం రాజుతో కలిసి సోమవారం అంధ విద్యార్థులకు అందజేశారు. అంధ విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్న 3 వ బెటాలియన్ ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజు అభినందించారు. అంధ విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూత నివ్వాలని కోరారు. అంధ విద్యార్థులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాడెండ్ వెంకటేశ్వర్లు, సోమాని, వీరయ్య, శ్రీనివాస్ రావు, రాజయ్య, మహేష్, శ్రీనివాస్, రంగారెడ్డి, రాజలింగు, శ్యామప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

**• మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి బీఎస్పీ నేతల వినతి**



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ) : ఏప్రిల్ 5, 11, 14 తేదీలలో మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తుర్కయంజాల్ మున్సిపల్ బీఎస్పీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అన్నారు. ఈ మేరకు సోమవారం తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో మార్పు కోసం ప్రజలలో చైతన్యాన్ని నింపడం కోసం తమ జీవితాలనే త్యాగం చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఇలాంటి మహనీయుల జయంతులను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మేధావులు అని కొనియాడారు. మున్సిపాలిటీలో జయంతి ఉత్సవ కమిటీని కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తుర్కయంజాల్ కూడలిలో జీవనోపాధి కోసం పొట్ట చేతబట్టుకొని వచ్చిన దినసరి కూలీలకు రూ.5 రూపాయల భోజన సదుపాయం కల్పించాలన్నారు. మరుగు దొడ్ల సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ బీఎస్పీ ఉపాధ్యక్షులు రాజు, సైదులు, కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పంతంగి రాజభూపాల్ గౌడ్

### రాజ్ భూపాల్ గౌడ్ ను అభినందించిన కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

### రాజ్ భూపాల్ గౌడ్ శంషాబాద్ (మం) లోని పాల్మాకుల్ వాసి

### రెండోసారి శంషాబాద్ మండలాన్ని వరించిన బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి



రాజేంద్రనగర్, మార్చి 17(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి శంషాబాద్ ప్రాంతానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నేత, యువ నేత అద్దంకి రాజ్ భూపాల్ గౌడ్ ను వరించింది. ఈ మేరకు రాజ్ భూపాల్ గౌడ్ ను బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. రాజ్ భూపాల్ గౌడ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడంతో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం లోని ఆ పార్టీ నేతల్లో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లో క్రియాశీలక నేతగా ఎదిగారు. విద్యార్థి దశ నుండే ఆయన ఆర్ఎస్ఎస్ పట్ల ఆకర్షితులయ్యారు. ఆర్ఎస్ఎస్ లో క్రియాశీలక పాత్ర పోషిస్తూనే భారతీయ జనతా పార్టీ పాల్మాకుల్ పట్టణ శాఖ అధ్యక్షుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన రాజ్ భూపాల్ గౌడ్.... ఆ తర్వాత అంచలంచెలుగా పైకి ఎదిగారు. నమ్మిన సిద్ధాంతాల కోసం కడదాకా పోరాడే తత్వమున్న రాజ్ భూపాల్ గౌడ్.... పాల్మాకుల్ గ్రామపంచాయతీకి తన తల్లి తో పాటు సతీమణి పంతంగి సుష్మ ను సైతం గ్రామ సర్పంచ్ గా గెలిపించుకున్నారు. ప్రస్తుతం సుష్మ రాజభూపాల్ గౌడ్ పాల్మాకుల్ సిట్టింగ్ సర్పంచ్ గా కొనసాగుతున్నారు. అంతేకాకుండా గతంలో ఎంపీటీసీ సభ్యుడిగా ఎన్నికైన రాజ్ భూపాల్ గౌడ్... శంషాబాద్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పనిచేసి ప్రజలకు సేవలు అందించారు.



### ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి అదృష్టాన్ని పరీక్షించుకున్న రాజ్ భూపాల్ గౌడ్

భారతీయ జనతా పార్టీలో చురుకైన నేతగా ఎదిగిన యువ నేత రాజ్ భూపాల్ గౌడ్ 2009 లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అయితే దురదృష్టవశాత్తు ఆయన ప్రకాష్ గౌడ్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న బొక్క నర్సింహారెడ్డి వరుసగా రెండు పర్యాయాలు ఆ పదవిలో కొనసాగుతూ వచ్చారు. అయితే దిన దినానికి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పుంజుకుంటున్న తరుణంలో రంగారెడ్డి జిల్లా లో పార్టీ అధ్యక్ష పదవి కోసం పార్టీ నేతల మధ్యన తీవ్ర పోటీ నెలకొంది. ఈ తరుణంలో అనూహ్య రీతిలో అదృష్టం యువ నేత అయిన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను వరించడం విశేషం. జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను కేంద్రమంత్రి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అభినందించారు. మరోవైపు రాజ్ భూపాల్ గౌడ్ భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడం పట్ల శంషాబాద్ మండలంలో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రెండోసారి శంషాబాద్ మండలాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్ష పదవి వరించడం పట్ల ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో శంషాబాద్ కు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్ పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత మరోసారి శంషాబాద్ మండలానికి చెందిన రాజ్ భూపాల్ గౌడ్ ను పార్టీ జిల్లా అధ్యక్ష పదవి వరించడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ముస్రాంబాగ్ చౌరస్తాలోని క్యాపిటల్ హెూటల్‌లో రుచికరమైన మటన్ హలీం లభ్యం



ముస్రాంబాగ్/ నగర నిజం: ముస్రాంబాగ్ చౌరస్తాలోని క్యాపిటల్ హెూటల్ లో ప్రొప్రైటర్ మీర్జాద్ తాహీర్ అహ్మద్ బేగ్ అండ్ సన్స్ మీర్జాద్ తయ్యబ్, మీర్జాద్ షకీల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన హలీం సెంటర్ లో రంజాన్ సందర్భంగా రుచికరమైన మటన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, సేంద్రియ మసాలా దినుసులతో, కాజు పిస్తా మిశ్రమాలతో తయారైన మటన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. గత 50 ఏళ్ల నుండి హలీం విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్యూర్ మటన్ తో తయారు చేయబడిన హలీం లభిస్తుందని ఎలాంటి వదంతులను నమ్మొద్దని అన్నారు. అదే విధంగా హలీంతో పాటు మా వద్ద అన్ని రకాల బిర్యాని, మొగలాయి, చైనీస్, తందూరి, మంది ఇరానీ చాయ్, బేకరీ ఐటమ్స్ సరికొత్త రుచులతో లభిస్తాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7989406451 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# రుచికరమైన మటన్ హలీంకి కేంద్రంగా నల్లగొండ ఎక్స్ రోడ్ లోని సోయల్ హెూటల్





మలక్పేట్/నగర నిజం : నల్లగొండ ఎక్స్ రోడ్ సమీపంలోని పోలీస్ హాస్పిటల్ పక్కన సోహెల్ హెూటల్ ప్రొప్రైటర్ సయ్యద్ ఖాదర్ మోదం సోయల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన హలీం సెంటర్ లో రంజాన్ సందర్భంగా రుచికరమైన మటన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, సేంద్రియ మసాలా దినుసులతో, కాజు పిస్తా మిశ్రమాలతో తయారైన మటన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. గత 29 ఏళ్ల నుండి హలీం విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్యూర్ మటన్ తో తయారు చేయబడిన హలీం లభిస్తుందని ఎలాంటి వదంతులను నమ్మొద్దని అన్నారు. అదే విధంగా హలీంతో పాటు మా వద్ద అన్ని రకాల బిర్యాని, మొగలాయి, చైనీస్, తందూరి, మంది ఇరానీ చాయ్ సరికొత్త రుచులతో లభిస్తాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9000811836 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# మేడిపల్లిలో 11 మందితో సొసైటీ రిజిస్ట్రేషన్.





మొయినాబాద్ మార్చ్ 17 (నగర నిజం )చేపలు పట్టే సభ్యులందరూ సొసైటీ కమిటీలో ఉన్నప్పుడు సమస్యలను పరిష్కరించకేందుకు అవకాశం ఉంటుందని మచ్చ పారిశ్రామిక సహకార సంఘం ప్రమోటర్ల శివరాములు అన్నారు మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి సంబంధించిన కుమ్మరి కుంట ఎర్రగుంట ఊరు ముందు ఉన్న చెరువు ఈ చెరువులను కలుపుకొని మచ్చ పారిశ్రామిక సంఘం లో 11 మంది సభ్యులతో సొసైటీ రిజిస్ట్రేషన్ నిర్వహించారు అదేవిధంగా మేడిపల్లి గ్రామంలో ముదిరాజులు అధికంగా ఉన్న నూతన మార్కెటింగ్ సొసైటీ చీప్ ప్రమోటర్ కావలి జంగయ్య 48 మంది సభ్యులతో మార్కెటింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కోపరేషన్ సొసైటీ అధికారి పూర్ణిమ చేతుల మీదుగా గ్రామానికి సంబంధించిన చెరువులు, గుంటలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు పొందడం జరిగింది ఈ సందర్భంగా చిలుకూరు శ్రీరాములు ఆధ్వర్యంలో మండలంలోని ఆరు గ్రామాల సొసైటీలను ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు దాంతోపాటు ఉచిత చేప పిల్లలు మొయినాబాద్ మండలంలోని సొసైటీలు లేని గ్రామాలకు కూడా చేప పిల్లలు ఇవ్వడం జరుగుతుందని సూచించారు మేడిపల్లి గ్రామంలో రెండు సొసైటీలు రిజిస్ట్రేషన్ చేయించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ యువకులు సభ్యులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్.**




మొయినాబాద్ మార్చ్ 17 (నగర నిజం)నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ తమ కుటుంబాలతో సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం లు అన్నారు మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామ సమీపంలో చిలుకూరు గ్రామానికి చెందిన సంగేరి నాగేష్ ఏర్పాటు చేసిన గ్రీష్మ ఫామ్ హౌస్ ను ప్రారంభించడంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచ కాలంలో ఉద్యోగాలు పోటితత్వం ఎంతో పెరిగాయని సూచించారు ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి మల్లేష్ మాట్లాడుతూ నేటి కాలంలో యువత ఉద్యోగాలు లేక ఎంతో ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు అలాంటి సమయంలో గ్రీష్మ ఫామ్ హౌస్ ఏర్పాటు చేసుకున్న సంగేరి నాగేష్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి మల్లేష్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి ,శంకరయ్య, దశరథ్, కిరణ్, కిషోర్, నాయకులు గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

